**86.** As per the recommendations of the $14^{th}$ Finance Commission, the proportion of basic grant and performance grant out of the total grant to a duly constituted Panchayat would be in the ratio of

(1) 70 : 30

(2) 80 : 20

(3) 90 : 10

(4) 75 : 25

**87.** The percentage of distribution of revenue from taxes between the Centre and the States is recommended by the

(1) Finance Commission

(2) NITI Aayog

(3) Inter State Council

(4) National Development Council

**88.** The maximum limit placed by the Constitution on levy per annum of Profession Tax is

(1) ₹ 5,000

(2) ₹ 2,500

(3) ₹ 1,250

(4) ₹ 2,000

**89.** Match the following Articles with the corresponding States :

| | | | |
|---|---|---|---|
| A. | Article 371A | P. | Assam |
| B. | Article 371B | Q. | Nagaland |
| C. | Article 371C | R. | Manipur |
| D. | Article 371F | S. | Mizoram |
| E. | Article 371G | T. | Sikkim |

(1) AP, BQ, CR, DS, ET

(2) AP, BT, CQ, DS, ER

(3) AQ, BP, CR, DT, ES

(4) AR, BQ, CP, DT, ES

**86.** 14వ ఆర్థిక కమిషన్ యొక్క సిఫార్సుల ప్రకారము, చట్టబద్ధంగా ఏర్పడిన పంచాయత్‌లకు ఇచ్చే గ్రాంట్‌లో బేసిక్ (ప్రాథమిక) గ్రాంట్ మరియు పనితీరు ఆధారిత గ్రాంట్‌ల నిష్పత్తి ఈ క్రింది విధంగా ఉన్నది ?

(1) 70 : 30

(2) 80 : 20

(3) 90 : 10

(4) 75 : 25

**87.** కేంద్ర–రాష్ట్రాల మధ్య పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని, ఏ శాతంలో పంపకము చేయాలనే సిఫార్సు ఎవరు చేస్తారు ?

(1) ఆర్థిక కమిషన్

(2) నీతి ఆయోగ్

(3) అంతర రాష్ట్ర మండలి

(4) జాతీయ అభివృద్ధి మండలి

**88.** వృత్తి పన్నుపై రాజ్యాంగము విధించిన వార్షిక పరిమితి ఎంత ?

(1) ₹ 5,000

(2) ₹ 2,500

(3) ₹ 1,250

(4) ₹ 2,000

**89.** ఈ క్రింది ఆర్టికల్స్ ని, సంబంధిత రాష్ట్రాలతో జత చేయండి ?

| | | | |
|---|---|---|---|
| A. | ఆర్టికల్ 371A | P. | అస్సామ్ |
| B. | ఆర్టికల్ 371B | Q. | నాగాల్యాండ్ |
| C. | ఆర్టికల్ 371C | R. | మణిపూర్ |
| D. | ఆర్టికల్ 371F | S. | మిజోరాం |
| E. | ఆర్టికల్ 371G | T. | సిక్కిం |

(1) AP, BQ, CR, DS, ET

(2) AP, BT, CQ, DS, ER

(3) AQ, BP, CR, DT, ES

(4) AR, BQ, CP, DT, ES

**90.** As per the Fifth Schedule of the Constitution, how many members shall be there in Tribes Advisory Council to be constituted by a State ?

(1) Upto 10

(2) Upto 20

(3) Upto 25

(4) Upto 50

**90.** రాజ్యాంగములోని 5వ షెడ్యూల్ ప్రకారము, ఒక రాష్ట్రము ఏర్పాటుచేసే గిరిజన తెగల సలహా మండలిలో ఎంత మంది సభ్యులు ఉండవచ్చు ?

(1) 10 వరకు

(2) 20 వరకు

(3) 25 వరకు

(4) 50 వరకు

**91.** The regulations with regard for peace and good government in a Scheduled Area would be issued by

(1) The President

(2) The Parliament

(3) The State Assembly

(4) The Governor

**91.** ఒక షెడ్యూల్డ్ ప్రాంతములో శాంతి మరియు సుపరిపాలన కొరకు నిబంధనలు ఎవరు జారీ చేస్తారు ?

(1) రాష్ట్రపతి

(2) పార్లమెంట్

(3) విధాన సభ

(4) గవర్నర్

**92.** Who can alter the boundary of a Scheduled Area ?

(1) The President

(2) The Parliament

(3) The Governor

(4) The State Assembly

**92.** ఒక షెడ్యూల్డ్ ప్రాంతము యొక్క సరిహద్దులను ఎవరు మార్చగలుగుతారు ?

(1) రాష్ట్రపతి

(2) పార్లమెంట్

(3) గవర్నర్

(4) విధాన సభ

**93.** An autonomous region is

(1) A federation of autonomous districts

(2) An autonomous unit within an autonomous district

(3) A block of 3 autonomous districts

(4) An autonomous district

**93.** ఒక స్వయంప్రతిపత్తికల ప్రాంతము అనగా

(1) స్వయంప్రతిపత్తిగల జిల్లాల సమాఖ్య

(2) ఒక స్వయంప్రతిపత్తిగల జిల్లాలో స్వయంప్రతిపత్తి ఉన్న భాగము

(3) 3 స్వయంప్రతిపత్తి కలిగిన జిల్లాల సమితి

(4) ఒక స్వయంప్రతిపత్తి కలిగిన జిల్లా

**94.** Even during Emergency, the following rights ***cannot*** be suspended :

(1) Right under Article 21

(2) Right under Article 19

(3) Right under Article 14

(4) Right under Article 22

**94.** అత్యవసర పరిస్థితి సమయంలో కూడా ఈ క్రింది హక్కు తాత్కాలికముగా రద్దు చేయబడదు ?

(1) ఆర్టికల్ 21 క్రింద హక్కు

(2) ఆర్టికల్ 19 క్రింద హక్కు

(3) ఆర్టికల్ 14 క్రింద హక్కు

(4) ఆర్టికల్ 22 క్రింద హక్కు

**95.** What is the amount of grant-in-aid recommended by the $14^{th}$ Finance Commission to the Panchayats during 2015 – 2020 ?

(1) ₹ 250,292·20 Cr

(2) ₹ 300,292·20 Cr

(3) ₹ 200,292·20 Cr

(4) ₹ 275,292·20 Cr

**96.** Cultivation of opium is an item in the

(1) Union List

(2) State List

(3) Concurrent List

(4) Residuary item

**97.** The power of Parliament to amend the Constitution is limited by the

(1) Supreme Court

(2) Civil Society

(3) States

(4) Constitution

**98.** Which Article of the Constitution directs to provide instruction in mother tongue at the primary education stage to the children of linguistic minority groups ?

(1) Article 350A

(2) Article 300A

(3) Article 351A

(4) Article 301A

**99.** The power of Judicial Review is exercised by the Supreme Court through which Article of the Constitution ?

(1) Article 131

(2) Article 132

(3) Article 32

(4) Article 134

**95.** 2015 – 2020 కాల వ్యవధిలో పంచాయత్ లకు ఇచ్చే గ్రాంట్–ఇన్–ఎయిడ్ ని 14వ ఆర్థిక కమిషన్ ఎంత మొత్తంగా సిఫార్సు చేసింది ?

(1) ₹ 250, 292·20 కోట్లు

(2) ₹ 300, 292·20 కోట్లు

(3) ₹ 200, 292·20 కోట్లు

(4) ₹ 275, 292·20 కోట్లు

**96.** నల్లమందు సాగు ఈ క్రింది జాబితాలో ఉన్నది ?

(1) కేంద్ర జాబితా

(2) రాష్ట్ర జాబితా

(3) ఉమ్మడి జాబితా

(4) అవశేష అంశము

**97.** రాజ్యాంగాన్ని సవరించటానికి పార్లమెంట్ కి కల అధికారానికి ఎవరు పరిమితి విధిస్తారు ?

(1) అత్యున్నత న్యాయ స్థానము

(2) పౌర సమాజము

(3) రాష్ట్రములు

(4) రాజ్యాంగము

**98.** భాషాపరంగా అల్ప సంఖ్యాక వర్గాల పిల్లలకు, ప్రాథమిక స్థాయిలో విద్యను మాతృభాషలో అందించాలని రాజ్యాంగములోని ఏ ఆర్టికల్ ఆదేశిస్తుంది ?

(1) ఆర్టికల్ 350A

(2) ఆర్టికల్ 300A

(3) ఆర్టికల్ 351A

(4) ఆర్టికల్ 301A

**99.** న్యాయ సమీక్షను అత్యున్నత న్యాయ స్థానము, రాజ్యాంగములోని ఈ క్రింది ఆర్టికల్ ద్వారా చేయగలుగుతుంది ?

(1) ఆర్టికల్ 131

(2) ఆర్టికల్ 132

(3) ఆర్టికల్ 32

(4) ఆర్టికల్ 134

**100.** As per Article 164 of the Constitution, a Minister for Tribal Welfare is compulsory for which State ?

(1) Madhya Pradesh

(2) Maharashtra

(3) Rajasthan

(4) Himachal Pradesh

**101.** The aim of Pradhan Mantri Ujjwala Yojana is to

(1) Improve coverage of rural electrification

(2) Impart skills to girl child

(3) Improve female literacy

(4) Provide LPG connections to BPL households

**102.** Who chaired the 27th Southern Zonal Council Meeting held at Thiruvananthapuram on 28th December, 2016 ?

(1) Pinarayi Vijayan

(2) Rajnath Singh

(3) Arun Jaitley

(4) Kiran Bedi

**103.** Arrange the countries in descending order according to total medals won in the latest Olympics ?

(1) USA, Great Britain, China, Russia

(2) USA, China, Great Britain, Russia

(3) USA, Russia, Great Britain, China

(4) Russia, Great Britain, USA, China

**100.** రాజ్యాంగములోని ఆర్టికల్ 164 ప్రకారము, ఈ క్రింది రాష్ట్రములో గిరిజన సంక్షేమ శాఖా మంత్రి తప్పనిసరిగా ఉండాలి ?

(1) మధ్య ప్రదేశ్

(2) మహారాష్ట్ర

(3) రాజస్థాన్

(4) హిమాచల్ ప్రదేశ్

**101.** ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన యొక్క లక్ష్యము

(1) గ్రామీణ విద్యుదీకరణను మెరుగు పరచుట

(2) ఆడపిల్లలకు నైపుణ్యాలు అందించడము

(3) స్త్రీలలో అక్షరాస్యతను మెరుగు పరచడము

(4) వంట గ్యాస్ కనెక్షన్లను దారిద్ర్య రేఖ దిగువన ఉన్న కుటుంబాలకు ఇవ్వడము

**102.** తిరువనంతపురములో 28 డిసెంబర్, 2016 నాడు జరిగిన 27వ దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశమునకు ఎవరు అధ్యక్షత వహించారు ?

(1) పినరాయి విజయన్

(2) రాజనాథ్ సింగ్

(3) అరుణ్ జైట్లీ

(4) కిరణ్ బేడి

**103.** ఇటీవల జరిగిన ఒలింపిక్స్ లో గెలిచిన మొత్తము పతకముల సంఖ్య ఆధారంగా, దేశములను అవరోహణ క్రమములో పేర్చుము ?

(1) అమెరికా సంయుక్త రాష్ట్రములు, గ్రేట్ బ్రిటన్, చైనా, రష్యా

(2) అమెరికా సంయుక్త రాష్ట్రములు, చైనా, గ్రేట్ బ్రిటన్, రష్యా

(3) అమెరికా సంయుక్త రాష్ట్రములు, రష్యా, గ్రేట్ బ్రిటన్, చైనా

(4) రష్యా, గ్రేట్ బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రములు, చైనా

**104.** For which area of study in Economics, did Oliver Hart win the Nobel Prize in 2016 ?

(1) Theory of Foreign Trade

(2) Analysis of Economic Growth

(3) Study of Inflation

(4) Contribution to Contract Theory

**105.** Nobel Peace Prize, 2016 was awarded to a

(1) Non-Governmental Organisation

(2) Missionary

(3) Head of a State

(4) Rebel party leader

**106.** Nobel Prize, 2016, in Medicine was awarded for work in the area of

(1) Malaria therapy

(2) Infections by parasites

(3) Infections by viruses

(4) Cell autophagy mechanism

**107.** As per the awards given by Flightstats for 2016, winner of first place as best performing airline for being on time is

(1) Singapore Airlines

(2) Quantas

(3) KLM

(4) Delta Airlines

**104.** ఏ విషయంలో అధ్యయనమునకు 2016లో ఎకనమిక్స్ విభాగంలో ఓలివర్ హార్ట్ కి నోబుల్ బహుమతి లభించింది ?

(1) విదేశీ వాణిజ్యపు సిద్ధాంతానికి

(2) ఆర్థిక వృద్ధిపై విశ్లేషణకు

(3) ద్రవ్యోల్బణముపై అధ్యయనమునకు

(4) ఒప్పంద సిద్ధాంతముపై పరిశోధనలకు

**105.** 2016వ సంవత్సరములో నోబెల్ శాంతి పురస్కారము అందుకొన్నది, ఒక

(1) ప్రభుత్వేతర సంస్థ

(2) మిషనరీ

(3) దేశాధినేత

(4) తిరుగుబాటు పార్టీ నాయకుడు

**106.** 2016వ సంవత్సరమునకు వైద్య విభాగంలో నోబెల్ పురస్కారము క్రింది విషయంపై పరిశోధనలకు దక్కింది ?

(1) మలేరియా చికిత్సకు

(2) పరాన్నజీవుల వలన వచ్చే అంటువ్యాధులు

(3) వైరస్‌ల వచ్చే అంటువ్యాధులు

(4) కణముల స్వయం శోషిత కు కారణములు

**107.** ఫ్లయిట్ స్టాట్స్ సంస్థ ఇచ్చిన పురస్కారముల ప్రకారము, 2016వ సంవత్సరములో, సకాలములో విమానములు నడిపిన సంస్థలలో మొదటి స్థానము గెలుచుకొన్న సంస్థ ?

(1) సింగపూర్ ఎయిర్ లైన్స్

(2) క్వాంటాస్

(3) కే.ఎల్.ఎమ్.

(4) డెల్టా ఎయిర్ లైన్స్

**108.** Why did Alauddin Khilji introduce a market policy of fixed prices for food grains ?

(1) For better return to the farmers

(2) To ensure that consumers can directly purchase from farmers

(3) To ensure that the market price is equal to the fair price

(4) To ensure that soldiers can live comfortably with low salary

**109.** The decline of trade and commerce in North India between $7^{th}$ and $10^{th}$ centuries was partly due to the

(1) Collapse of West Roman Empire

(2) Collapse of China

(3) Collapse of South East Asia

(4) Decline in skills of Indian artisans

**110.** Which of these Sultans set up a Department of Public Works to look after building programmes ?

(1) Firoz Tughlaq

(2) Jalaluddin Tughlaq

(3) Muhammad Bin Tughlaq

(4) Ghiyasuddin Tughlaq

**111.** The Silver Rupiya, which remained a standard currency for centuries was introduced by

(1) Akbar

(2) Sher Shah Suri

(3) Jahangir

(4) Humayun

**108.** అల్లావుద్దీన్ ఖిల్జీ ఆహార పదార్థాలకు స్థిరమైన ధరలను నిర్ణయించడము అనే విపణి విధానాన్ని ఎందుకు ప్రవేశపెట్టాడు ?

(1) రైతులకు మెరుగైన ఫలసాయాన్ని అందించడానికి

(2) వినియోగదారులు రైతుల వద్దనుండి నేరుగా కొనడానికి

(3) విపణిలోని ధర న్యాయమైన ధరకి సమానంగా ఉండటానికి

(4) సైనికులు తక్కువ జీతంతో సుఖముగా ఉండటానికి

**109.** ఉత్తర భారత దేశంలో 7 మరియు 10వ శతాబ్దాల మధ్య వ్యాపారము మరియు వాణిజ్యము క్షీణించుటకు ఒక కారణము క్రింది వాటిలో ఉన్నది ?

(1) పశ్చిమ రోమన్ సామ్రాజ్యపు పతనము

(2) చైనా సామ్రాజ్య పతనము

(3) దక్షిణ తూర్పు ఆసియా పతనము

(4) భారతీయ చేతి వృత్తి పనివారి నిపుణత సన్నగిల్లడము

**110.** ఈ క్రింది సుల్తానులలో ఎవరు ప్రజా పనుల విభాగాన్ని నిర్మాణపు కార్యక్రముల కోసము ఏర్పాటు చేశారు ?

(1) ఫిరోజ్ తుగ్లక్

(2) జలాలుద్దీన్ తుగ్లక్

(3) మహమ్మద్ బిన్ తుగ్లక్

(4) ఘియాసుద్దీన్ తుగ్లక్

**111.** చాలా శతాబ్దాలు ప్రామాణిక కరెన్సీగా ఉన్న వెండి రూపియాను ఎవరు ప్రవేశ పెట్టారు ?

(1) అక్బర్

(2) షేర్ షాహ్ సూరి

(3) జహంగీర్

(4) హుమాయూన్

**112.** The "Dahsala" system developed by Raja Todar Mal was for

(1) Collection of land revenue at standard rate which was valid for 10 years

(2) Measurement of land once in 10 years for fixing area of assessment

(3) Collection of revenue on the basis of average of produce and prices in the last 10 years

(4) Sharing of crop between the farmer and the State for 10 years

**113.** The class of traders who specialized in carrying bulk goods over long distances during Mughal period were called

(1) Beoparis

(2) Baniks

(3) Sarafs

(4) Banjaras

**114.** During Mughal period, approximately how much percentage of rural agricultural produce was marketed ?

(1) 10%

(2) 15%

(3) 20%

(4) 25%

**115.** Who said the following about $18^{th}$ century India, "Bear in mind that the commerce of India is the commerce of the world" ?

(1) Peter the Great, of Russia

(2) Vasco da Gama

(3) Robert Clive

(4) Dupleix, the French Governor General

**112.** రాజా తోడర్ మల్ రూపొందించిన "దహ్ సాలా" పద్ధతి క్రింది విధంగా ఉండేది

(1) 10 సంవత్సరాలు చెల్లుబడి అయ్యే ఒక ప్రామాణిక రేటులో భూమి శిస్తు వసూలు చేయడము

(2) భూమి శిస్తు లెక్క కోసము 10 సంవత్సరాలకు ఒక సారి భూమి కొలవడము జరిగేది

(3) ఉత్పత్తి మరియు ధరల 10 సంవత్సరాల సగటు ఆధారంగా భూమి శిస్తు వసూలు చేయడము

(4) 10 సంవత్సరాలు రైతు మరియు రాజ్యము మధ్య పంట పంచుకోవడము

**113.** మొఘల్ కాలములో పెద్ద పరిమాణములో వస్తువులు, చాలా ఎక్కువ దూరము తీసుకొని వెళ్ళి అమ్మే వ్యాపార వర్గాన్ని ఏమని పిలిచేవారు ?

(1) బేపారులు

(2) బనికులు

(3) షరాఫ్లు

(4) బంజారాలు

**114.** మొఘల్ కాలములో షుమారు ఎంత శాతము గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కి వెళ్ళేది ?

(1) 10%

(2) 15%

(3) 20%

(4) 25%

**115.** 18వ శతాబ్దపు భారత దేశాన్ని గురించి మాట్లాడుతూ, "భారత్ యొక్క వాణిజ్యమే ప్రపంచ వాణిజ్యం అనేది మనసులో నిలుపుకోండి" అని ఎవరు అన్నారు ?

(1) పీటర్, ద గ్రేట్ ఆఫ రష్యా

(2) వాస్కో డ గామా

(3) రాబర్ట్ క్లైవ్

(4) ఫ్రెంచ్ గవర్నర్ జనరల్ డూప్లే

**116.** Which of these Nawabs of Bengal abolished all duties on internal trade ?

(1) Mir Jafar

(2) Siraj-ud-Daulah

(3) Mir Qasim

(4) Nizam-ud-Daulah

**117.** The Industrial Revolution in Britain led to

(1) Increase in export of raw cotton from India

(2) Increase in export of textiles from India

(3) Liberalization of textile trade with India

(4) No change in textile trade from India

**118.** In 1750, approximately how much percentage of the manufacturing goods of the world were manufactured in India ?

(1) 24·5%

(2) 14·5%

(3) 11·5%

(4) 9·5%

**119.** Which Five Year Plan laid emphasis on heavy industry led development ?

(1) Fifth

(2) Fourth

(3) Second

(4) Sixth

**116.** అంతర్గత వాణిజ్యముపై అన్ని సుంకాలు ఎత్తివేసిన బెంగాలు నవాబ్ ఎవరు ?

(1) మీర్ జాఫర్

(2) సిరాజ్–ఉద్–దౌలా

(3) మీర్ ఖాసీమ్

(4) నిజామ్–ఉద్–దౌలా

**117.** బ్రిటన్ లో పారిశ్రామిక విప్లవము వలన

(1) భారత దేశము నుండి ముడి పత్తి ఎగుమతి పెరిగింది

(2) భారత దేశము నుండి వస్త్రాల ఎగుమతి పెరిగింది

(3) భారత్ తో వస్త్ర వ్యాపారములో సరళీకరణ జరిగింది

(4) భారత్ తో వస్త్ర వ్యాపారములో ఏ మార్పు లేదు

**118.** 1750లో, ప్రపంచములో తయారీ అయ్యే వస్తువులలో, షుమారు ఎంత శాతము భారత్‌లో తయారీ అయ్యేవి ?

(1) 24·5%

(2) 14·5%

(3) 11·5%

(4) 9·5%

**119.** ఏ పంచ వర్ష ప్రణాళిక భారీ పరిశ్రమల ఆధారిత అభివృద్ధికి ప్రాముఖ్యత ఇచ్చింది ?

(1) ఐదవ

(2) నాలుగవ

(3) రెండవ

(4) ఆరవ

**120.** Which enactment deals with withdrawal of currency notes from being legal tender ?

(1) Prevention of Money Laundering Act

(2) Reserve Bank of India Act

(3) Banking Regulation Act

(4) Indian Paper Currency Order

**121.** Which name is ***not*** associated with Green Revolution in India ?

(1) C. Subramaniam

(2) Dr. M.S. Swaminathan

(3) Sardar Swaran Singh

(4) Norman Borlaug

**122.** Budget of the Government of India used to be presented as per tradition at 5 : 30 p.m. in the Lok Sabha. In which year, was the time of presentation shifted to 11 : 00 a.m. ?

(1) 1999

(2) 2000

(3) 2010

(4) 2001

**123.** Fiscal Deficit of the Government of India is closest to

(1) Excess of revenue expenditure over revenue receipts

(2) Interest bearing borrowings during a financial year

(3) Excess of revenue and capital expenditure over tax revenue

(4) Accumulated public debt at the end of the financial year

**120.** డబ్బు (కరెన్సీ) నోట్లను చెల్లుబడి నుండి తీసివేయుట అనే విషయము ఏ చట్టం పరిధిలో ఉంటుంది ?

(1) మనీ లాండరింగ్ నిరోధక చట్టం

(2) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం

(3) బ్యాంకింగ్ నియంత్రణ చట్టం

(4) భారతీయ కాగితపు (పేపర్) కరెన్సీ ఆదేశం

**121.** ఈ క్రింది వానిలో ఎవరు భారత దేశంలో హరిత విప్లవముతో సంబంధము కలిగి ఉండలేదు ?

(1) సి. సుబ్రమణియం

(2) డా. ఎమ్.ఎస్. స్వామినాథన్

(3) సర్దార్ స్వరణ్ సింగ్

(4) నార్మన్ బోర్లాగ్

**122.** లోక్ సభలో భారత ప్రభుత్వపు బడ్జెట్ సాయంత్రము 5 : 30 కి ప్రవేశపెట్టే సంప్రదాయము ఉండేది ? ఏ సంవత్సరములో, బడ్జెట్ ప్రవేశపెట్టే సమయాన్ని ఉదయం 11 : 00 కి మార్చారు ?

(1) 1999

(2) 2000

(3) 2010

(4) 2001

**123.** భారత ప్రభుత్వపు కోశ పరమైన లోటు ఈ క్రింది దానికి దగ్గరగా ఉంటుంది ?

(1) రెవెన్యూ జమల కన్నా రెవెన్యూ ఖర్చు ఎంత అధికంగా ఉంటుందో, అంత

(2) ఒక ఆర్థిక సంవత్సరములో వడ్డీపై తీసుకొన్న అప్పులు

(3) పన్నుల నుండి వచ్చే ఆదాయంకన్నా రెవెన్యూ మరియు కాపిటల్ ఖర్చు ఎంత అధికమో, అంత

(4) ఆర్థిక సంవత్సరపు అంతానికి పేరుకొన్న ప్రభుత్వ (పబ్లిక్) అప్పులు

**124.** The share of Central taxes to States recommended by the 14th Finance Commission is

(1) 42%

(2) 36%

(3) 32·5%

(4) 29·5%

**125.** Green Revolution primarily aimed at

(1) Increasing production through redistribution of land

(2) Planned export of food grains

(3) Cash crop cultivation

(4) Increasing production of food grains through high yielding varieties

**126.** In 1991 economic reform, which policy measure was ***not*** undertaken ?

(1) Devaluation

(2) Shifting gold from RBI vaults overseas

(3) Demonetisation

(4) Partial convertibility of Rupee

**127.** Which policy measure has ***not*** been a part of Liberalisation, Privatisation and Globalisation ?

(1) FDI in defence sector

(2) Capital account convertibility

(3) FDI in retail sector

(4) Disinvestment

**124.** 14వ ఆర్థిక సంఘము చేసిన సిఫార్సు ప్రకారము కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా ఎంత ?

(1) 42%

(2) 36%

(3) 32·5%

(4) 29·5%

**125.** హరిత విప్లవము యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము ?

(1) భూమి పునర్ పంపిణీ ద్వారా ఎక్కువ ఉత్పత్తి సాధించడము

(2) ప్రణాళిక బద్ధమైన ఆహార ధాన్యాల ఎగుమతి

(3) వాణిజ్య పంటల సాగు

(4) అధిక దిగుబడి వంగడాల ద్వారా ఎక్కువ ఆహార ధాన్యాల ఉత్పత్తి

**126.** 1991లో జరిగిన ఆర్థిక సంస్కరణలలో, క్రింది విధాన చర్యను చేపట్టలేదు

(1) నోట్ల విలువ తగ్గింపు

(2) బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఖజానా నుండి విదేశాలకు తరలించడము

(3) నోట్ల రద్దు

(4) రూపాయి పాక్షిక పరివర్తనీయత

**127.** సరళీకరణ, ప్రయివేటీకరణ మరియు వైశ్వీకరణలో క్రింది విధాన చర్య భాగము కాదు ?

(1) రక్షణ రంగములో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు

(2) కేపిటల్ ఖాతాలో పరివర్తనీయత

(3) రిటైల్ రంగములో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు

(4) పెట్టుబడుల ఉపసంహరణ

**128.** Out of the following crops, Green Revolution produced maximum increase in the production of

(1) Paddy

(2) Wheat

(3) Pulses

(4) Millets

**129.** What is the Minimum Support Price in Rupees per Quintal of Common Paddy announced by the Government of India for Kharif 2016 – 17 season ?

(1) ₹ 1,470

(2) ₹ 1,510

(3) ₹ 1,625

(4) ₹ 1,650

**130.** The target growth rate of agricultural sector as per National Agricultural Policy, 2000 was in excess of

(1) 2%

(2) 2·5%

(3) 3%

(4) 4%

**131.** "Garibi Hatao" was introduced during which Five Year Plan?

(1) 4th Five Year Plan

(2) 5th Five Year Plan

(3) 6th Five Year Plan

(4) 3rd Five Year Plan

**128.** హరిత విప్లవము వలన ఈ క్రింది పంట ఉత్పత్తిలో అత్యధిక వృద్ధి కనపడింది ?

(1) వరి

(2) గోధుమ

(3) పప్పు ధాన్యాలు

(4) చిరు ధాన్యాలు

**129.** ఖరీఫ్ 2016 – 17 కాలానికి, భారత ప్రభుత్వము సాధారణ వరికి క్వింటాల్ కి ప్రకటించిన కనీస మద్దతు ధర రూపాయలలో ఎంత ?

(1) ₹ 1,470

(2) ₹ 1,510

(3) ₹ 1,625

(4) ₹ 1,650

**130.** జాతీయ వ్యవసాయ విధానము, 2000 ప్రకారము, వ్యవసాయ రంగములో వృద్ధి రేటు లక్ష్యము క్రింది దాని కన్నా ఎక్కువ ఉండాలని నిర్ణయించడము జరిగింది ?

(1) 2%

(2) 2·5%

(3) 3%

(4) 4%

**131.** "గరీబీ హటావో" ఏ పంచ వర్ష ప్రణాళికా కాలంలో ప్రవేశ పెట్టినారు ?

(1) నాలుగవ పంచ వర్ష ప్రణాళిక

(2) ఐదవ పంచ వర్ష ప్రణాళిక

(3) ఆరవ పంచ వర్ష ప్రణాళిక

(4) మూడవ పంచ వర్ష ప్రణాళిక

**132.** Fiscal Responsibility and Budget Management (FRBM) Act does ***not***

(1) Prescribe limits for fiscal and revenue deficits

(2) Prescribe certain vision statements to be laid along with the budgets

(3) Provide for penal provisions if deficit targets are not met

(4) Apply both at Central and State level

**133.** Integrated Child Development Scheme (ICDS)

(1) has shared funding by Central and State governments

(2) is fully funded by respective State governments

(3) is fully funded by Central government

(4) is a fully externally aided scheme

**134.** Industrial Policy resolution, 1977 focussed on

(1) Heavy industry

(2) Small scale and village industry

(3) Foreign Direct Investment

(4) Mining

**135.** The implementation agency for Prime Minister Rozgar Yojana (PMRY) is

(1) Nationalised Bank

(2) Small Industry Service Institute

(3) District Industries Centre

(4) District Employment Exchange

**132.** కోశ బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ చట్టము ఈ క్రింది దానిని చేయదు

(1) కోశ మరియు రెవెన్యూ లోటు కు పరిమితి విధించడము

(2) బడ్జెట్ తో పాటుగా కొన్ని దృష్టికోణ స్టేట్ మెంట్స్ సభ ముందు పెట్టాలని నిబంధన విధించడము

(3) లోటు లో లక్ష్యములను సాధించడములో విఫలం అయితే జరిమానా విధించే నియమాన్ని కలిగి ఉండటము

(4) కేంద్ర మరియు రాష్ట్రస్థాయిలో వర్తించడము

**133.** సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకము

(1) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య నిధులతో నడిచే పథకము

(2) పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నడిచే పథకము

(3) పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే పథకము

(4) పూర్తిగా బయటి నిధులతో నడిచే పథకము

**134.** పారిశ్రామిక విధాన తీర్మానము 1977 క్రింది విషయముపై దృష్టి కేంద్రీకరించింది

(1) భారీ పరిశ్రమలు

(2) చిన్న తరహా మరియు గ్రామీణ పరిశ్రమలు

(3) ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు

(4) ఖనిజ రంగము

**135.** ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన (PMRY) ని అమలు చేయు సంస్థ

(1) జాతీయకరణ చేయబడిన బ్యాంకులు

(2) చిన్న తరహా పరిశ్రమల సేవా సంస్థ

(3) జిల్లా పరిశ్రమల కేంద్రము

(4) జిల్లా ఉపాధి కల్పనా కేంద్రము

**136.** At present, in India, Foreign Direct Investment is completely prohibited in which sector ?

(1) Petroleum refining

(2) Cable networks

(3) Newspapers

(4) Chit funds

**136.** ప్రస్తుతము, భారత దేశంలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు ఈ రంగములో పూర్తిగా నిషేధింపబడినవి ?

(1) పెట్రోలియం శుద్ధి (రిఫైనింగ్) రంగము

(2) కేబల్ నెట్ వర్క్‌లు

(3) వార్తా పత్రికలు

(4) చిట్ ఫండ్లు

**137.** As per the present policy, what is the percentage of Foreign Direct Investment permitted in total equity for Multi-Brand Retail Trading Sector ?

(1) 51%

(2) 49%

(3) 26%

(4) 100%

**137.** ప్రస్తుతపు విధానము ప్రకారము, బహుళ బ్రాండ్ రిటైల్ వ్యాపార రంగములో, పెట్టుబడి వాటాలో ఎంత శాతము ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు అనుమతింపబడుతున్నది ?

(1) 51%

(2) 49%

(3) 26%

(4) 100%

**138.** Which of the following is ***not*** registered as a Geographical Indication in India as per details available till November, 2016 ?

(1) Tirupati Laddu

(2) Uppada Jamdani Saree

(3) Guntur Sannam Chilli

(4) Bandaru Laddu

**138.** నవంబర్ 2016 వరకు లభ్యంగా ఉన్న సమాచారము ప్రకారము, ఈ క్రింది వాటిలో ఏది భౌగోళిక సూచికల జాబితాలో నమోదు చేయబడలేదు ?

(1) తిరుపతి లడ్డు

(2) ఉప్పాడ జాందానీ చీర

(3) గుంటూర్ సన్నం మిరపకాయ

(4) బందరు లడ్డు

**139.** As per the vision of National Manufacturing Policy, 2011 how many additional jobs have to be created in the manufacturing sector by 2022 ?

(1) 200 million

(2) 100 million

(3) 75 million

(4) 50 million

**139.** జాతీయ తయారీ విధానము, 2011 యొక్క దృష్టి ప్రకారము, 2022 నాటికి తయారీ రంగములో ఎన్ని అదనపు ఉద్యోగాలు సృష్టించాలి ?

(1) 200 మిలియన్లు

(2) 100 మిలియన్లు

(3) 75 మిలియన్లు

(4) 50 మిలియన్లు

**140.** What is the mandate of MGNREGA scheme in terms of days of guaranteed wage employment for those who volunteer to work in a financial year ?

(1) 100 days to every adult in the village

(2) 150 days to every adult in the village

(3) 100 days to every household in the village whose adult members volunteer to work

(4) 150 days work to every household in the village whose adult members volunteer to work

**140.** MGNREGA (మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారంటీ) పథకము యొక్క ఆదేశము ప్రకారము, ఒక ఆర్థిక సంవత్సరములో ఎన్ని దినాలు (పని చేయడానికి ముందుకు వచ్చే వారికి) పని ఇవ్వాలని గ్యారంటీ ఉన్నది ?

(1) గ్రామములోని ప్రతి వయోజనునికి 100 దినాలు

(2) గ్రామములోని ప్రతివయోజనునికి 150 దినాలు

(3) గ్రామములోని ప్రతి ఇంటికి (ఇంటిలోని వయోజనులు ముందుకు వస్తే) 100 దినాలు

(4) గ్రామములోని ప్రతి ఇంటికి (ఇంటిలోని వయోజనులు ముందుకు వస్తే) 150 దినాలు

**141.** Under the Pradhan Mantri Suraksha Bima Yojana, what is the annual premium to be paid by the policy holder to get accidental insurance cover ?

(1) ₹ 12 exclusive of service tax

(2) ₹ 12 inclusive of service tax

(3) ₹ 330 exclusive of service tax

(4) ₹ 330 inclusive of service tax

**141.** ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన క్రింద, ప్రమాదాలనుండి బీమా భద్రతకు పాలసీదారుడు ఎంత వార్షిక ప్రీమియం కట్టాలి ?

(1) సర్వీస్ పన్ను కాక 12 రూపాయలు

(2) సర్వీస్ పన్నుతో కలిపి 12 రూపాయిలు

(3) సర్వీస్ పన్ను కాక 330 రూపాయలు

(4) సర్వీస్ పన్నుతో కలిపి 330 రూపాయలు

**142.** What is the annual rate of interest recommended by the Central Board of Trustees of EPF for the financial year 2016 – 17 on EPFO deposits ?

(1) 8·8%

(2) 8·75%

(3) 8·7%

(4) 8·65%

**142.** ఉద్యోగుల భవిష్య నిధి యొక్క కేంద్ర ధర్మకర్తల మండలి, ఆర్థిక సంవత్సరము 2016 – 17కి ఉద్యోగుల భవిష్య నిధి డిపాజిట్లపై ఎంత వడ్డీ రేటు సిఫార్సు చేసింది ?

(1) 8·8%

(2) 8·75%

(3) 8·7%

(4) 8·65%

**143.** The Maternity Benefits (Amendment) Bill, 2016, proposes to increase the maternity leave available to mothers with less than 2 surviving children from 12 weeks to

(1) 18 weeks

(2) 22 weeks

(3) 26 weeks

(4) 30 weeks

**143.** మాతృత్వ లబ్ధి (సవరణ) బిల్లు, 2016 లో, ఇద్దరికన్నా తక్కువ జీవించి ఉన్న పిల్లలు కల మాతృమూర్తులకు ప్రసూతి సెలవు 12 వారాల నుండి ఈ క్రింది కాలానికి పెంచాలని ప్రతిపాదించడము జరిగింది ?

(1) 18 వారాలు

(2) 22 వారాలు

(3) 26 వారాలు

(4) 30 వారాలు

**144.** The upper threshold wage limit per month for an employee to avail benefits of ESI scheme is

(1) ₹ 15,000

(2) ₹ 21,000

(3) ₹ 25,000

(4) ₹ 27,000

**144.** ఉద్యోగుల జాతీయ బీమా పథకము క్రింద ప్రయోజనలు పొందుటకు, ఒక ఉద్యోగి యొక్క మాసిక వేతనము యొక్క గరిష్ఠ పరిమితి ఎంత ?

(1) 15,000 రూపాయలు

(2) 21,000 రూపాయలు

(3) 25,000 రూపాయలు

(4) 27,000 రూపాయలు

**145.** As per the 28th QES (Quarterly Report on Changes in Employment) Report of Labour Bureau, the largest contributor to job growth in the year 2015 was

(1) IT/BPO sector

(2) Textiles & Apparels sector

(3) Metals sector

(4) Automobile sector

**145.** కార్మిక బ్యూరో యొక్క, 28వ QES (ఉపాధిలో త్రైమాసిక మార్పులు) రిపోర్ట్ ప్రకారము, 2015వ సంవత్సరములో అత్యధిక ఉపాధి కల్పించిన రంగము

(1) IT/BPO రంగము (సమాచార సాంకేతికత / వ్యాపార ప్రక్రియలలో పొరుగు సేవల రంగము)

(2) వస్త్ర మరియు దుస్తుల రంగము

(3) లోహ రంగము

(4) ఆటోమొబైల్ రంగము

**146.** As per Census 2011, how much percentage (rounded off to nearest integer) of ST households have walls made of burnt bricks or concrete ?

(1) 22%

(2) 23%

(3) 24%

(4) 25%

**146.** జన గణన 2011, ప్రకారము షెడ్యూల్డ్ తెగల వారి గృహములలో ఎంత శాతము (దగ్గరి పూర్ణ సంఖ్యకి కుదించబడినది) కాల్చిన ఇటుకలు లేక కాంక్రీట్ తో నిర్మించిన గోడలు కలిగి ఉన్నాయి ?

(1) 22%

(2) 23%

(3) 24%

(4) 25%

**147.** With what objective was CAPART established ?

(1) Development of supercomputers

(2) Export promotion

(3) Rural development

(4) Pollution control

**148.** As per the Agricultural Census 2010 – 11, the average size of operated land holdings in hectares in 2010 – 11 held by all classes together, Scheduled Castes and Scheduled Tribes in that order are

(1) 1·15; 0·80; 1·52

(2) 1·52; 1·15; 0·80

(3) 1·52; 0·80; 1·15

(4) 1·15; 1·52; 0·80

**149.** As per the Agricultural Census, 2010 – 11, small and medium holdings constitute about 85% of the total number of holdings in India but the operated area of these holdings out of the total operated area is only

(1) 54·58%

(2) 44·58%

(3) 34·58%

(4) 24·58%

**150.** In its surveys, the indicator used by NSSO to measure economic inequality amongst households is

(1) Income

(2) Consumption

(3) Wealth

(4) Social status

**147.** CAPART (కపార్ట్) ని ఏ ఉద్దేశ్యముతో స్థాపించారు ?

(1) సూపర్ కంప్యూటర్లు తయారు చేయడానికి

(2) ఎగుమతులను ప్రోత్సహించడానికి

(3) గ్రామీణాభివృద్ధికి

(4) కాలుష్య నివారణకు

**148.** వ్యవసాయ గణన 2010–11 ప్రకారము, 2010–11లో అన్ని వర్గముల చేతిలో ఉన్న, షెడ్యూల్డ్ కులముల వారి చేతిలో ఉన్న మరియు షెడ్యూల్డ్ తెగల వారి చేతిలో ఉన్న, వినియోగములో ఉన్న భూకమతముల సగటు విస్తీర్ణము హెక్టార్లలో అదే వరుసలో ఎంత ?

(1) 1·15; 0·80; 1·52

(2) 1·52; 1·15; 0·80

(3) 1·52; 0·80; 1·15

(4) 1·15; 1·52; 0·80

**149.** వ్యవసాయ గణన, 2010 – 11 ప్రకారము, భారత దేశంలో చిన్న మరియు మధ్య రకము భూకమతాలు, మొత్తము భూకమతాల సంఖ్యలో 85 శాతముగా వున్నాయి, అయితే, ఈ కమతముల చేతిలో ఉన్న వినియోగంలోని విస్తీర్ణము, మొత్తము వినియోగంలో ఉన్న విస్తీర్ణములో ఎంత శాతము ?

(1) 54·58%

(2) 44·58%

(3) 34·58%

(4) 24·58%

**150.** NSSO (నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ), గృహాల మధ్య ఆర్థిక అసమానతను కొలుచుటకు తన సర్వేలలో ఈ క్రింది సూచికను ఉపయోగిస్తుంది ?

(1) ఆదాయము

(2) వినియోగము

(3) ఆస్తి

(4) సామాజిక హోదా